RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిళ్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 147 పేజీలు - 08 వెల - 02/- ఆదివారం 20 ఏప్రిల్ 2025




- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్

## అభివృద్ధిలో ప్రపంచంతోనే

# తెలంగాణ పోటీ

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్19:** అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో

వివరాలు 2లో

## సమతుల ఆహారంతో పాటు, తగిన

# వ్యాయామంతోనే ఆరోగ్యం

- ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష
- వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా




**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్19:** సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమని కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారిం చాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను.

వివరాలు 2లో

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి

# చదివిస్తోంది

- అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
- కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం
- భావోద్వేగానికి గురైన హరీష్ రావు





**అక్షరవేదం/సిద్దిపేట,ఏప్రిల్19:** ముక్కు పచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి..

వివరాలు 2లో



## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

- బిజెపి అసత్య కథనాలను నిలదీయాలని పిలుపు

**అక్షరవేదం/భువనేశ్వర్,ఏప్రిల్ 19:** ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల

వివరాలు 2లో

## చర్యలు అందరిపైనా..

# తనపైనేనా..

- మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్



**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్19:** తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా

వివరాలు 2లో



## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు


- ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్19:** తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి

వివరాలు 2లో

# మరోమారు హైడ్రా దూకుడు

- ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
- మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు



**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్19:** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను

వివరాలు 2లో

## ధాన్యం ఉత్పత్తిపై

# తలోమాట!

- 127 లక్షల టన్నుల ఉత్పత్తి అన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- 137 లక్షల టన్నులంటున్న పౌరసరఫరాల శాఖ
- కొనుగోళ్లలో కోతకే తేడాలా అన్న అనుమానాలు



**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్19:** యాసంగి ధాన్యం ఉత్పత్తిపై మంత్రి ఉత్తమ్ ఒక మాట చెప్తుంటే.. పౌరసరఫరాలశాఖ మరో మాట చెప్తున్నది. సివిల్‌సైప్లె భవన్‌లో శనివారం ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. ఈ యాసంగిలో 127.50 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. పౌరసరఫరాల శాఖ మాత్రం ఈ సీజన్‌లో 137.10 లక్షల టన్నుల దిగుబడిని అంచనా వేస్తున్నట్టు పేర్కొంది.

వివరాలు 2లో

## అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

(మొదటి పేజీ తరువాయి)

పోటీ–పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ–, ఫార్మా రంగంలో సాధించా ల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణ కు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు–తో ప్రపంచంతోనే మనం పోటీ– పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

(మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని–కై–న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు– వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. –టె–క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము' అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.

## చర్యలు అందరిపైనా..తనపైనేనా..

(మొదటి పేజీ తరువాయి)

సహకరించినట్లు– చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు– తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు– స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ–÷–వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ– అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ–సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు–ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## హిందీ జబర్దస్తీ కుదరదు: ఉద్ధవ్

ముంబయి: మహారాష్ట్రంలో హిందీని బలవంతంగా రుద్దడాన్ని సహించేది లేదు. అనుమతించేది లేదని శివసేన (యు) నేత బాలాసాహెబ్ థాకరే కేంద్రాన్ని హెచ్చరించారు. మహారాష్ట్రలోని ప్రభుత్వం ఇటీవలే 1 వ తరగతి నుంచి 5వ తరగతి వరకూ విద్యార్థులకు తప్పనిసరి మూడో లాంగ్వేజ్‌గా చేసింది. దీనిపై ఉద్ధవ్ స్పందించారు. స్థానికంగా ఆయన భారతీయ కామ్‌గార్ సేన కార్యక్రమంలో శనివారం మాట్లాడారు. ఉద్ధవ్ పార్టీకి ఇది వర్కర్ల విభాగంగా ఉంది. తమకు హిందీ అంటే అయిష్టత లేదని, అయితే హిందీని బలవంతం చేయడానికి తాము వ్యతిరేకమని , మరాఠాకే ప్రాధాన్యత ఉండాలని స్పష్టం చేశారు.



## సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి)

నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చో బెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు– చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు– చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ధాన్యం ఉత్పత్తిపై తలోమాట!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, అధికారుల మధ్య ఏకంగా 10 లక్షల టన్నుల ధాన్యం తేడా ఉండటం గమనార్హం. ధాన్యం కొనుగోళ్లలో కోత పెట్టేందుకే దిగుబడిని తక్కువగా అంచనా వేస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో రికార్డ్‌స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతుందని పేరొన్నారు. ఇందుకు తగ్గట్టుగానే మొత్తం ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో 57 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ఇందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ఈ సంవత్సరం వానకాలం, యాసంగి సీజన్‌లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని చెప్పారు.శుక్రవారం నాటికి 8.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరగా ఇప్పటికే 5.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందులో సన్నరకాలు 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండగా 1.98 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో 2.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సిద్ధంగా ఉందని చెప్పారు. 8,329 కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించగా, ఇప్పటికే 7,337 కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. 17.5 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం ఉండగా 9.45 కోట్లు కొత్తవి, 8.05 కోట్లు పాతవి ఏర్పాటుచేస్తున్నామని అన్నారు.

## ప్రజలకు అండగా గులాబీ జెండా

- సన్నాహక సమావేశంలో నిరంజన్ రెడ్డి

**అక్షరవేదం/జోగులాంబ గద్వాల,ఏప్రిల్19:** ప్రజలకు అండగా గులాబీ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకొంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్‌లోజరిగే రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణలో భాగంగా శనివారం కేటి దొడ్డి మండలం పా గుంట గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు–చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి గులాబీ జాతరకు దండుగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ముందు ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు– నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాటు–పడ్డారని వివరించారు. రాష్ట్ర ఏర్పాటు– కోసం పదవులను సైతం లెక్కచేయక చావు దాక వెళ్లి తెలంగాణను సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. ?కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిఈపారు. 25 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించేందుకు సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ విలువ బీఆర్ఎస్ అవసరం ప్రస్తుతం ప్రజలకు తెలిసి వచ్చిందన్నారు. ఉమిత్యాల తండాకు చెందిన కొంతమంది యువకులు మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాయకులు బాస్ హనుమంతు నాయుడు, నాగరిదొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య ,చక్రధరరావు, శ్రీరాములు , మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23నుంచి భారత్ అమెరికా వాణిజ్య చర్చలు

- టారీఫ్ విధింపుల దశలో అత్యంత కీలకం
- ట్రంప్ దెబ్బ నుంచి ఉపశమనానికి దారి
- డీల్ ఖరారుకు అగర్వాల్ బృందం కసరత్తు



**అక్షరవేదం/న్యూఢిల్లీ :ఏప్రిల్19:** భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఈ నెల 23వ తేదీ నుంచి జరుగుతాయి. ట్రంప్ భారీ స్థాయి సుంకాలు , ప్రపంచవ్యాప్త వాణిజ్య ప్రచ్ఛన్న పోరు దశలో ఇరుదేశాల మధ్య సంప్రదింపులు కీలక పరిణామం అయ్యాయి. ట్రంప్ 2 దశలో కూడా అమెరికా భారతదేశంతో పటిష్ట వాణిజ్య బంధానికి ఉత్సాహం చూపుతోంది. ఇప్పటికే అమెరికా ఈ దిశలో భారత్‌తో వాణిజ్య ఒప్పంద సంబంధిత నియమ నిబంధనలు ( టిఎంఆర్) ఖరారుకు సిద్ధం అవుతోంది. ం ఇందులో భాగంగా టారిఫ్‌లు, నాన్ టారిఫ్ విషయాలు, కస్టమ్స్ సరళీకృతం వంటి పలు అంశాలతో మొత్త 19 అధ్యాయాల ఒప్పందం కుదురుతుందని భావిస్తున్నారు.

## మరోమారు హైడ్రా దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించక పోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు– సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

- మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి
- ఎందరో జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి
- సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి



**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్19:**సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం ఎన్నో ఆశలు పెట్టుకుని సినిమాల్లోకి వస్తున్నారని అన్నారు. సినిమా నచ్చకుంటే చూడొద్దన్నారు. ఎవరైతే మిమ్మల్ని గెలుకుతారో మీ మైండ్ వాష్ చేస్తారో అలాంటి వాళ్లు.. వాళ్ల దగ్గరకు వెళ్లి చెంచాగిరి చేసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. సినిమాను నాశనం చేద్దామనుకునే వాళ్లను అసలు క్షమించొద్దని మండిపడ్డారు. అందరి సినిమాలు ఆడాలని కోరుకున్నారు. విజయశాంతి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో కీలక పాత్ర పోషించారు.ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో రిలీజ్ అయ్యింది.

## కేంద్రమంత్రి బండి సంజయ్ మతి తప్పి మాట్లాడుతున్నారు

- త్యాగాల గాంధీ కుటుంబం మీద బండి సంజయ్
- చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్19:**త్యాగాల గాంధీ కుటుంబం మీద బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రమంత్రి బండి సంజయ్ మతి తప్పి మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆరోపించారు. దేశం కోసం త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిదని, ఆ కుటుంబాన్ని పట్టుకొని డూప్లికేట్ గాంధీ కుటుంబం అని కామెంట్ చేయడం దారుణమన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దేశం కోసం నెహ్రూ జైలుకు వెళ్లారని, తన ఆస్తి అంతా ధారపోశారని, ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని ఆయన అన్నారు.రాజీవ్ గాంధీ దేశం కోసం బలిదానం అయ్యారని, సోనియా గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారని, రాహుల్ గాంధీ నిస్వార్థంగా దేశం కోసం పనిచేస్తున్నారని, బిజెపి నాయకులు ఈ దేశం కోసం చేసింది ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఒక్క బిజెపి నాయకుడిని బండి సంజయ్ చూపించాలని, దేశం పేరు చెప్పుకొని బతకడం తప్ప బిజెపి చేసింది ఏమిటనీ ఆయన ప్రశ్నించారు. అసలు ఈ దేశంలో ఇప్పుడున్నది నకిలీ బిజెపి అని ఆయన ఆరోపించారు. వాజపేయి, ఎల్ కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లతోనే అసలు బిజెపి పోయిందని, నకిలీ బిజెపిలో ఇప్పుడున్నదంతా నకిలీ నాయకులేనని ఆయన పేర్కొన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అల్లర్లు జరిగే అవకాశం ఉంటే కేంద్రమంత్రిగా ఆయనే ముందు అధికారికంగా సమాచారం ఇవ్వాలన్నారు. మజ్లిస్‌ను బూచీగా చూపించి ఇంకెంత కాలం బ్రతుకుతారని ఆయన ప్రశ్నించారు. సోనియా గాంధీ, ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ ముందుకు వెళుతోందని, 400 సీట్లు గెలుస్తామని హడావుడి చేసిన బిజెపి కేవలం 240 సీట్లకు పరిమితం అయ్యిందని ఆయన పేర్కొన్నారు.



## జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్‌ను కలిసిన ఈదునూరి శంకర్



అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్19: జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్‌ని గోదావరిఖని ఎన్టిపిసి జ్యోతి భవన్ వచ్చిన సందర్భంగా శనివారంజాతీయ యువజన అవార్డు గ్రహీత, తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు, పలు స్వచ్ఛంద యువజన సంఘాల బాధ్యులు దళితరత్న, ఈదునూరి శంకర్ కలిసి ఎస్సీ యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కోరారు. అనంతరం ఆత్మీయంగా సన్మానించారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్




అక్షర వేదం/కాటారం : మండల డివిజన్ కేంద్రం లో గుడ్ ఫ్రైడే ఈస్టర్ సందర్భంగా "రన్ ప్రభువు 2000 సంవత్సరాలకు పూర్వము సిలువ వేయబడి మూడవ దినమున తిరిగి లేచిన సందర్భమును జ్ఞాపకం చేసుకుని ఏసుప్రభువు మరణమును గెలిచి తిరిగి లేచి తద్వారా మానవులకు పాపక్షమాపణ, శాంతి,నిత్యజీవన రక్షణ,సమాధానమును ప్రసాదించుటకు వచ్చిన దేవుడుగా నిరూపించుకున్నాడని,మరణ భయము అశాంతితో ఉన్న వారికి యేసు పునరుత్థానం నిరీక్షణను ఇస్తుందని కాటారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ చెప్పారు. డివిజన్ పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్లు డేవిడ్ మార్క్, ఆదాము,బన్సిలాల్, ప్రకాష్,ఐజాక్, జీవరతన్నం, బ్రదర్ ప్రభుదాస్ మరియు ఆయా మండలాల పాస్టర్ల కమిటీ ప్రసిడెంట్, సంఘ పెద్దలు, క్రైస్తవ యూత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి: ఎమ్మెల్యే



అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 19: రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాలకుర్తి, అంతర్గాం మండలాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని కార్యకర్తల బాధ్యత అని సూచించారు. పేదల కోసం అందుబాటులో తెచ్చిన సన్న బియ్యం పథకం గురించి ప్రజలకు వివరించి, లబ్ధిదారులకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, కార్యకర్తలు ప్రజలతో సన్నిహితంగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలం, అంతర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శ్రీపాదరావు 26 వర్ధంతి సందర్భంగ పుష్పగిరి కంటి ఆసుపత్రి ఉచిత చికిత్స శిబిరం

అక్షర వేదం/కాటారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఉచిత కంటి అద్దాల పంపిణీ ఏర్పాటు చేసి శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని వివిధ బ్యాచ్ లుగా విభజించి తీసుకువెళ్లి, అన్ని సౌకర్యాలకు అనుగుణంగా,చూసుకొని దగ్గరుండి ఆపరేషన్ చేయించి వారి ప్రాంతాలకు క్షేమంగా తీసుకువచ్చిన మంత్రి శ్రీధర్ బాబు లైజనింగ్ ఆఫీసర్ మహేంద్రనాథ్ యాదవ్.





## కూకట్ పల్లి జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజు

- జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం
- తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత
- అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



అక్షర వేదం/హైదరాబాద్: నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం నిర్వహించిన వడ్డేపల్లి రాజు( రాజేశ్వరరావు ) జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ... ఈరోజు రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పదవి పొందిన ఉపాధ్యాయునికి ఆత్మీయ సత్కారం



అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 19: భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేసిన సిరిపురం మహేష్ మెటుపెల్లీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గణితంగా ఉద్యోగ ఉన్నతి పొందిన సందర్భంగా భూపతిపూర్ పాఠశాల నుండి ఘనంగా సన్మానించి ఆయన సేవలను గుర్తు చేసుకొని మునుముందు ఇంకా ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కోరారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెంతల వెంకటరమణి తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, తాజా మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, ఏనుగు రాజారెడ్డి, అనుపథ యూత్ సభ్యులు రమేష్,అంజయ్య మరియు గ్రామ యువత, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, శంకరయ్య, మహేష్, వంశీధర్ రావు, సురేష్, వేణు, సంజీవ్, హుస్సేన్, కమురుద్దీన్ పుష్పలత, భవాని, సరోజినీ, శైలజ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయిలో మెరిసిన బోడుప్పల్ శ్రీ చైతన్య విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీ విద్యా





అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్,ఏప్రిల్ 19: ఒలంపియాడ్ ఫలితాల్లో గోల్డ్ మెడల్స్ తో సత్తా చాటిన బోడుప్పల్ తెలంగాణ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గర్వించదగిన విజయాలు సాధించారని ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు. వివిధ తరగతుల విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లతో పాటు విలువైన బహుమతులు అందుకున్నారు. ప్రథమ బహుమతిగా,ఆర్ దీక్షిత్,(7వ తరగతి) లేనోవో స్మార్ట్ ట్యాబ్ గెలుచుకోగా, ద్వితీయ బహుమతి ఆద్య ప్రవీణ్ (3వ తరగతి), బి శివదీప్ (8వ తరగతి) స్మార్ట్ వాచ్, తృతీయ బహుమతి ఏ.సహస్ర, ఆర్ సాయి సంజన (6వ తరగతి) వైర్లెస్ స్మార్ట్ హెడ్సెట్, నాలుగో బహుమతి,ప్రణీత(4వ తరగతి) ఐదవ బహుమతి కె, అక్షిత, ఆర్ యాశిస్(9,7వ తరగతి) కాలేజీ బ్యాగ్,హాట్ బాక్స్ పొందారు. ఇతర విద్యార్థులు కూడా గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేందర్ మాట్లాడుతూ. శ్రీ చైతన్య బోడుప్పల్ విద్యార్థుల ప్రతిభను దేశవ్యాప్తంగా చాటి చెప్పడమే కాకుండా. వారి సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇలాంటి పోటీలు అవసరం. మా పాఠశాల విద్యార్థులకు పోటీ శి లతను పెంపొందించే దిశగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏ,జీ,ఎం ఖాసిం అలీం, హై స్కూల్ కో ఆర్డినేటర్ రమేష్, ప్రైమరీ కో ఆర్డినేటర్ తులసి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీన్ దీపక్, సి ఇంచార్జ్ నరేష్, ప్రైమరీ ఇంచార్జ్ అనిత, పి పి టి ఇంచార్జ్ సప్న బోధనా మరియు బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి సానుకూల స్పందన

- 46వ డివిజన్ రేషన్ కార్డు లబ్ధిదారు నివాసంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 19: ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.రామగుండం కార్పోరేషన్ 46వ డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీ లో పి.ఎల్లయ్య, లక్ష్మి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఏ.స్వరూప కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారుల తో కలిసి భోజనం చేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, సన్న బియ్యంతో భోజనం చేయడం సంతోషంగా ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు లభించాయని, నేడు సన్న బియ్యం సరఫరా చేసి మంచి భోజనం చేసే అవకాశం కల్పించిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ శ్రీపాద ఈశ్వర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాలయం కళ్యాణ మండప నిర్మాణానికి దుబాయి వారధి సంఘం విరాళం



అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 19: రాయికల్ మండలంలోని రామాజీపెట్ గ్రామ శ్రీ సీతా రామాలయం లోని కళ్యాణ మండపం నిర్మాణానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అంత కలిసి రూ 45,500 రూపాయలని విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ కి వెళ్ళిన గ్రామానికి చెందిన యువకులు అంత కలిసి సంఘం గా ఏర్పడి గ్రామం లో పలు ఆద్యాత్మిక,సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు.దీనిలో భాగంగానే గ్రామంలోని శ్రీ సీతా రామాలయం కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు దాసమందం వెంకటేశ్వర్లు,వాసరీ రవి,బెజ్జంకి మోహన్,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ ఉప సర్పంచ్లు ఆర్మూరు నరేందర్,జకీలేటి హరీష్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు,వారధి సంఘం సభ్యులు కోల శ్రీనివాస్,తొట్లే విష్ణు,అంబల్ల భూమరెడ్డి,న్యావ నంది రాజ్ కుమార్,రవి,గ్రామ నాయకులు అయిలేని భీమారెడ్డి,గుజ్జుల మోహన్ రెడ్డి,ఎనుగంటి పెద్ద లింబయ్య,దుగ్యాల రాంపతి రావు,ఎనుగంటి శంకర్,దొంగ గంగారెడ్డి,గుజ్జులా కిరణ్ రెడ్డి,ఇద్ధం గంగారెడ్డి,దుబాయ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 19: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశంతో సమగ్ర శిక్షా మరియు రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ విజేతలకు పీఆర్ టీయూ టిఎస్ ఆధ్వర్యంలో డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు. జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఎంఆర్సి సిబ్బంది తెలిపారు .ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్,టిఆర్టిఎఫ్ రాష్ట్ర నాయకుడు బొల్లె చిన్నయ్య, పిఆర్టియు మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షుడు కడకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శులు బాపురావు, నరేష్, ఉషకోల రాము, రిషి,తరంగిని, రజిత, పద్మ, ఉమారాణి, వెంకటేశ్వర్ రావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామ స్వామి ఆలయానికి 50,000/- రూపాయలు విరాళం

- అందజేసిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



అక్షర వేదం/వనపర్తి :ప్రతి సంవత్సరం శ్రీరామనవమి 15 రోజులపాటు అంగరంగ వైభావంగా గోపాల్ పేట లో కోదండ రామస్వామి జాతర ఉత్సవాలు జరుగును, ఈ జాతరలో ప్రత్యేకత ఎద్దులతో బండలాగుడు పోటీలు నిర్వహించబడును. ఇంత ప్రాముఖ్యత ఉన్న జాతర కు కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోయినా తన వంతు సాయంగా 50,000/- వేల రూపాయలు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ముఖ్య నాయకులతో మాజీ ఎంపీటీసీ శేఖర్, నాగన్న గౌడ్, వెంకటయ్య యాదవ్, లక్ష్మణ్, ద్వారా అందజేశారు. 50,000/- జాతర కమిటీ సభ్యులకు శనివారం దేవస్థాన ప్రాంగణంలో అందజేశారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షరవేదం/గోదావరిఖని:ఏప్రిల్19:** సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పెంపు కోసం కృషి చేస్తున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫ్లెక్సీకి గోదావరిఖని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సింగరేణి రిటైర్డ్ కార్మికులకు రూ.10 వేల పింఛన్ ఇవ్వాలంటూ పార్లమెంట్ లో మాట్లాడిన ఎంపీ వంశీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి కార్మికుల పెన్షన్ కోసం ఇప్పటికే ప్రతి టన్ను బొగ్గుపై సింగరేణి మేనేజ్ మెంట్ ట్రస్ట్ బోర్డుకు రూ.10 చెల్లిస్తుండగా, పార్లమెంటులో కొట్లాడి ప్రతి టన్ను బొగ్గుపై మరో రూ.10 చెల్లించేలా ఎంపీ కృషి చేశారన్నారు. ప్రస్తుతం ప్రతి టన్ను బొగ్గుపై మొత్తం రూ.20 చొప్పున రూ.140 కోట్ల నిధులు ట్రస్ట్ బోర్డు కు కేటాయించనున్నారన్నారు. దివంగత కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పింఛన్ పథకం ప్రారంభించారన్నారు. దశాబ్దాలుగా సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్లో ఎలాంటి మార్పు లేదన్నారు. రూ.1000, రూ. 2000 పింఛన్ తో రిటైర్డ్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంపీ వంశీకృష్ణ రిటైర్డ్ కార్మికులకు రూ. 10 వేల పింఛన్ వచ్చేదాక పోరాడుతారన్నారు. కామ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లీడర్లు రాచకొండ కోటేశ్వర్లు, మల్లేష్ యాదవ్, తిప్పారపు మధు, కోరం నరేందర్ రెడ్డి, జావిద్, సంపత్, మహేష్, రాకేష్, వినోద్, రవి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా కలకోట్ల నిర్మల జ్యోతి ఏకగ్రీవ ఎన్నిక

- సీనియర్ ఈసీ మెంబర్ నిర్మల జ్యోతిని ఘనంగా సన్మానించిన ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు



**హనుమకొండ, ఏప్రిల్ 19(అక్షర వేదం):** ఇటీవల జరిగిన వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో.. వరంగల్ బార్ అసోసియేషన్ సీనియర్ ఈసీ మెంబెర్ గా కలకోట్ల నిర్మల జ్యోతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్ బార్ అసోసియేషన్ సీనియర్ ఈసీ మెంబర్ గా ఎన్నికైన కలకోట్ల నిర్మల జ్యోతిని వరంగల్ బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా నిర్మల జ్యోతి మాట్లాడుతూ.. నన్ను గుర్తించి, వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను సీనియర్ ఈసీ మెంబర్ గా ఎన్నుకున్నందుకు వరంగల్ బార్ అసోసియేషన్ కు, అధ్యక్ష, కార్యదర్శులకు, అసోసియేషన్ టీంకు, తాజా మాజీ వరంగల్ బార్ అసోసియేషన్ కు తోటి మహిళ న్యాయవాదులకు, ఎం ఎల్ ఎఫ్ న్యాయవాదులకు, అదేవిధంగా శనివారం హనుమకొండ జడ్పీ హాల్ లో ఎస్సీ, ఎస్టీ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తనను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులను, ఎం ఎల్ ఎఫ్ సీనియర్, జూనియర్ న్యాయవాదులకు వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ కు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు, వందనాలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఎన్నికతో తనపై మరింత బాధ్యత పెంచిందని, వరంగల్ బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నిర్మల జ్యోతి పేర్కొన్నారు.

## సైన్స్ ప్రతిభా పరీక్ష విజయవంతం

- రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ కార్యక్రమం



**అక్షర వేదం/గద్వాల/గట్టు:** రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ కార్యక్రమంలో భాగంగా,జిల్లా విద్యాశాఖ అధికారి,ఆదేశాల మేరకు శనివారం గట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ప్రతిభ పరీక్ష ఎలిమెంటరీ స్థాయి, సెకండరీ స్థాయి విభాగాలకు వివిధ పాఠశాలల 6,7,8,మరియు,9 తరగతుల నుండి 26మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరై,వారి ప్రతిభా పాటవాన్ని కనపరిచారు.విజేతలు.ఎలిమెంటరీ స్థాయి,ఇంగ్లీష్ మీడియం. జెడ్పిహెచ్ఎస్ గట్టు,శివమణి,జయరాం,శ్రీ వర్ధన్, తెలుగు మీడియం.జడ్పీహెచ్ఎస్ ఆరగిద్ద,వినయ్,తిరుమల, సెకండరీ స్థాయి విభాగం.ఇంగ్లీష్ మీడియం సోషల్ వెల్ఫేర్ సీ.ఓ.ఈ.గట్టు,గీత రక్షిత,తెలుగు మీడియం.కేజీబీవీ, గట్టు,సురేఖ, సింధు, తదనంతరం. విజేతలకు జడ్.పి.హెచ్.ఎస్ గట్టు ఇన్చార్జి హెడ్మాస్టర్ జిన్ను నరసింహులు గౌడ్ చేతుల మీదుగా చిరు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది.కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్.ఎం.నరసింహులు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు పట్ల మక్కువ,ఎక్కువ చేసుకొని, హేతుకీకరణ ఆలోచనలతో, సృజనాత్మకంగా కొత్త ఆవిష్కరణల పట్ల ఉత్సుకతతో ఆలోచిస్తూ తమదైన శైలిలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలని,పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి మండలానికి కీర్తి ప్రతిష్టలు గడించి పెట్టాలని అభిలషించారు.జిల్లా స్థాయిలో ఈనెల 21వ తేదీన జరగబోయే సైన్స్ ప్రతిభా పరీక్షలో మండల విజేతలు ఉత్తమ ప్రతిభను కనబరచాలని శుభాకాంక్షలు తెలియజేశారు. టి.నరసింహులు,శ్రీరాములు,హుస్సేనప్ప,సిఆర్పి రమేష్,పాల్గొన్నారు.

## గీట్ల ముకుందర్ రెడ్డి నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**అక్షర వేదం/పెద్దపెల్లి:** పెద్దపల్లి మాజీ శాసనసభ్యుడు కి.శే. గీట్ల ముకుందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని కూనరం కూడలిలో వారి విగ్రహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులతో మరియు స్థానిక నాయకులతో కలిసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతాంగ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆందోళన...

- రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం...



**అక్షర వేదం/జూలపల్లి:** రైతులు పండించుకునే పంటలన్నిటికీ సరిపడా సాగునీరందించి రైతులను ఆదుకుంటామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా పంట చేతికొచ్చే దశలో నీళ్ళివ్వకుండా రైతులను నట్టేట ముంచుతోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జూలపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించిన అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు రైతులకు పెద్దపీట వేస్తామని గత ఎన్నికల ముందు బీరాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా అధికారంలోకి వచ్చాక రైతులను విస్మరించిందని ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, కొందరికే మాఫీ చేసి చాలా మంది రైతులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. రుణమాఫీ కాని రైతుల ఆవేదన అరణ్య రోదనగా మారిందని వాపోయారు. రైతు భరోసా పెంచుతామని చెప్పి గతంలో ఇచ్చే రైతు బంధును కూడా ఎగ్గొట్టి రైతులకు తెడ్డు చూపిందని ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు నీళ్లు ఇవ్వాలని ఆందోళన చేశారని మరి ఇప్పుడు తాను అధికారంలో ఉండగా ఇక్కడి రైతుల పంట పొలాలు ఎండిపోయే దశకు చేరుకుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇక్కడి నుండి మంత్రుల జిల్లాలకు నీళ్లు తరలించకపోతుంటే స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని, రైతుల పట్ల ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రైతులు వేసుకున్న పంటలు ఎండిపోకుండా నీళ్లు అందించేలా చర్యలు చేపట్టాలని,గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే వారం రోజుల్లో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలకు దిగుతామని,వంటావార్పు కార్యక్రమాలను చేపడతామని,పెద్దఎత్తున రైతుల పక్షాన బిజెపి ఉద్యమిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్ కొమ్మ ఐలయ్య, పెద్దల్ల ఐలయ్య, వేల్పుల ఓదెలు,దొడ్ల రాజయ్య, మేరుగు కనుకయ్య, బోడిగే లక్ష్మణ్,గడ్డం తిరుపతిరెడ్డి,సతీష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీకి శ్రీమంతం



**అక్షర వేదం/జైపూర్:** జైపూర్ మండలం పౌనూరు ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం రోజున ఏప్రిల్ మాసంలో నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయురాలు నాగమణి, ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్ రాజమణి పాల్గొని వారు మాట్లాడుతూ ఒక శిశువు యొక్క జీవితంలో మొదటి 1000 రోజులు చాలా ప్రాముఖ్యత కలిగి ఉంటుందని ఆ సమయంలో శిశువు ఎదుగుదల బరువు తదితర అంశాలు తల్లిపాలపై తల్లి ఆరోగ్యం మీద ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. తల్లిపాలే శ్రీరామరక్ష అని అన్నారు.అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీ కి శ్రీమంతం చేశారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పసిపిల్లలకు అనేక పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందజేయడం వల్ల మహిళలలో రక్తహీనత తగ్గుతుందని మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మహిళలు బాలింతలు గర్భిణీ స్త్రీలు తాజా పండ్లు కూరగాయలు పాలు ఆకుకూరలు సిరి ధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని తినాలని, బయట జంక్ ఫుడ్స్ వంటి ఆహారాన్ని చిన్న పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఎట్టి పరిస్థితుల్లో పెట్టరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయురాలు నాగమణి, ఏఎన్ఎం రాణి,ఆశ వర్కర్ రాజమణి, అంగన్వాడీ టీచర్లు పద్మ, లక్ష్మి, గర్భిణీ స్త్రీలు బాలింతలు, చిన్నపిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువ నాయకులు డైనమిక్ లీడర్ పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటోకి పాలాభిషేకం

**అక్షర వేదం/శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ RK 8 గ్రౌండ్‌లో కాంగ్రెస్ నాయకులు మారుతి మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ తోకల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో యూత్ నాయకుల మధ్య పాలాభిషేకం చేయటం జరిగింది.. కొన్ని సంవత్సరాల క్రితం నుండి ప్రతి సింగరేణి రిటైర్డ్ కార్మికునికి 1500 రూపాయలు పెన్షన్ రావడం జరుగుతుంది వారికోసం కనీసం పదివేల రూపాయలు ఇవ్వాలని పార్లమెంటులో తన గొంతును విప్పిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ..CMPF ఫండ్ టన్నుకు పది రూపాయలు ఉన్నదాన్ని మరోక పది రూపాయలు పెంచే విధంగా కోల్ సెక్రటరి తో మాట్లాడి 20 రూపాయలు చేయటం జరిగింది.. దీని ద్వారా సింగరేణిలో 140 కోట్ల రూపాయలు భవిష్య నిధి కి జమ చేయటం జరుగుతుంది. సింగరేణి సమస్యల కోసం పార్లమెంటులో ప్రతిసారి కొట్లాడుతున్న పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశి యువకులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం



**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 19:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధి లోని రాయికల్, మహితపూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎం ర్ ఓ ఎండి ఖయ్యుమ్ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఎంర్ఐ పద్మయ్య మున్సిపాల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు ఏ ఎం సి మాజీ చైర్మన్ గన్నె రాజారెడ్డి డైరెక్టర్లు కొల్ల నారాయణ , కైరం రమణ ఇంచార్జ్ సీ ఈ ఓ కటుకం జగదీశ్ సెంటర్ ఇంచార్జి కలమడుగు భూమేష్, ప్రశాంత్ మరియు సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## మహాముత్తారంలో పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ .....



**అక్షర వేదం/మంథని:** మహాముత్తారం మండలం ప్రేమ్ నగర్ లో ముక్లోత్ రాధాభాయ్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి, సింగారం గ్రామంలో బొబ్బిలి సురేష్ గౌడ్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి మరియు నర్సింగా పూర్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి, ములుగుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య తల్లి దూలం మల్లక్క ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

## 27న కెసిఆర్ తలపెట్టిన రజోత్సవ సభను విజయవంతం చేయాలి





**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 19:** రాయికల్ మండల భూపతిపూర్ బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికీ ముఖ్య అతిధిలుగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మరియు మండల,పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి గారు పాల్గొని ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎం పి పి యాచమనేని మహేశ్వర్ రావు, నాయకులు కామనీ హరీష్, వాసాల రాంప్రసాద్ ,మంత్రి గోపి, బందేల తిరుపతి, సోమ రమేష్, జితేంధర్ , లక్ష్మణ్ ,సతీష్ , అజయ్, ఏలేటి గోపి, రాజేశం, రమేష్ ,ప్రశాంత్ , నారాయణ మరియు బి.ఆర్.యస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు..

## ఎంసీపఫ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని చేపట్టిన క్రైస్తవ సోదరులు

**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 19:** మంథని పట్టణంలో ఎం సి పి ఎఫ్ ఆధ్వర్యంలో లోక రక్షకుడైన ఏసుక్రీస్తు మరణ పునరుద్ధాంతాన్ని చాటి చెప్తూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం సి పి ఎఫ్ అధ్యక్షులు ఐతు ఎలీషా,అధ్యక్షులు ఐతు దేవిడ్,ఉపాధ్యక్షులు దైవ కృపాకర్,కార్యదర్శి అశోక్, కోశాధికారి జయరాజ్,కమిటీ సభ్యులు నవీన్,సుదర్శన్,రాజ్ కుమార్ ,మంథని, రామగిరి,ముత్తారం,కమాన్ పూర్ పాస్టర్స్,విశ్వాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



# వంకర టింకర కాలువలు

**● పత్తాలేని అధికారులు, కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యం, అవస్థల్లో ప్రజలు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న తంతు. అఖిలపక్ష ఐక్యవేదిక**



**అక్షర వేదం/వనపర్తి :** వనపర్తి పట్టణం లో 10 వార్డు కండక్టర్స్ కాలనీలో కాలువల నిర్మాణంలో అవకతవకలు. టి యు ఎఫ్ ఎల్ డి సి నిధులతో కడుతున్న మురికి కాలువల్లో అవినీతి రాజ్యమేలుతు ఓదని, బయట నుండి వచ్చిన కాంట్రాక్టర్ పని దగ్గర ఉండకుండా కిందిస్థాయి కార్మికులతో ఇష్టానుసారంగా కాలువలను కడుతూ, రోడ్డు మధ్యలో కడుతూ, స్తంభాలను కాల్వలలోకి వచ్చే విధంగా వేస్తూ, కనీసం పిడుకడు ఇసుక కూడా లేకుండా పూర్తిగా డస్ట్ తో మాత్రమే కాలువలు కడుతున్న మురికి కాలువలను వెంటనే ఆపి పై అధికారులు పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని. అలాగే పర్యవేక్షణ లేని అధికారులను సస్పెండ్ చేయాలని, కమిషన్ ల కక్కుర్తితో ప్రజలకు నష్టం చేస్తున్నారని వనపర్తి లో జరిగే పనులన్నీ ఇలాగే ఉన్నాయని దీని వెనుక పెద్ద కాంట్రాక్టర్ల మాఫియా నడుస్తుందని తెలిపారు.అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య,బొడ్డుపల్లి సతీష్, శివకుమార్,పుట్టపాక బాలు, పాషా, ఉత్తరయ్య, వహీద్ తదితరులు పాల్గొన్నారు

# గులాబీ జాతరకు భారీగా తరలాలి..

**● రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి... ● ప్రతి పల్లెలో పార్టీ జెండా ఎగరాలి.. ● బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కె.టీ.దొడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** ప్రజలకు గులాబీ జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అధ్యక్షతన శనివారం కె.టీ.దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో కె.టీ.దొడ్డి మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. అంతక ముందు,పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం,వివిధ పార్టీల నుంచి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో,మాజీ మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రయోజనాల కోసమే కేసీఆర్ పార్టీని స్థాపించారని తెలిపారు. నాటి నుంచి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు పాటు పడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర సాధన కోసం పదువులను లెక్కచేయలేదని, చావుదాకా వెళ్లి తెలంగాణను సాధించినట్లు గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో దేశంలోనే నెంబర్వన్గా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న ప్రతి గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని గులాబీ జెండా ఎగురవేసి సభకు బయలుదేరాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా వరంగల్ సభ ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు,చక్రధర్ రావు,మోనేష్, డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,శ్రీరాములు,ఎస్. రాము నాయుడు,రాయపురం వీరేష్,రాజు నాయుడు,కృష్ణ రెడ్డి,బాసు బోజ్జయ్య,టవర్ ముక్బాల్,ముని మౌర్య,నక్కరవి,ఆంజనేయులు,మల్లాపురం రవి, ప్రహ్లాద్,నరసింహులు,క్రిష్ణ, మోహన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ విజయవంతం చేయండి

**● ఉద్యమకారులు భారీగా తరలిరావాలి అని పిలుపు**

**● ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి**

**అక్షర వేదం/ఓదెల:** పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గుడి ఆవరణలో ఏప్రిల్ 21న జరిగే “తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ” వాల్ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 2001 నుండి 2014 పార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యే వరకు ఎన్నో ఉద్యమాలు చేశామని , రాష్ట్రం కోసం ఎన్నో లాఠీ దెబ్బలు తిన్నామని , ఎన్నో రోజులు జైలు జీతాలు గడపమని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వెనక్కి పోకుండా ఉద్యమాన్ని ఊపిరిగా చేసి రాష్ట్రం కోసం కష్టపడ్డామని అన్నారు. రానున్న ఏప్రిల్ 21న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదులోని సీతాఫల్ మండి జి హెచ్ ఎం సి ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ జిల్లాలోని ప్రతి ఉద్యమకారుడు హాజరుకావాలని పిలుపునిచ్చారు...తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సదాశివ , చర్లపల్లి సురేష్ గౌడ్ ,కుంచం మల్లయ్య ,జింకిరి సంపత్ , పూల్లా రెడ్డి కందుల అశోక్ , సతురి రాజేశం , వెల్యుల కుమారస్వామి ,సుంచ్చాల సంపత్ ,మెర శంకరయ్య ,బండారి చంద్రయ్య , ముద్దురి కోమరయ్య , మొగిళి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# అగ్నివీర్'కు ఎంపికైన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

**● ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించిన మార్త సాయికుమార్**

**● అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



**అక్షర వేదం /బెల్లంపల్లి: ఏప్రిల్ 19:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మార్త సాయికుమార్ భారత సైన్యంలో చేరికకు సంబంధించి ‘అగ్నివీర్’ పోటీలో పాల్గొని ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. 2025 జనవరి బ్యాచ్ లో జరిగిన ఎంపికలో ఈ విద్యార్థి పాల్గొని ప్రతిభ కనబరిచారు. దీంతో విద్యార్థి సాయికుమార్ ను ఇండియన్ నేవీకి ఎంపిక చేస్తూ ‘మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్, ఇండియా’ వారు కాల్ లెటర్ పంపించారు. ఈ మేరకు విద్యార్థి మార్త సాయికుమార్ ఈనెల 14వ తేదీన ఇండియన్ నేవీలో ‘టెక్నికల్ ఆర్గనైజేషన్ ఆఫీసర్’గా విధుల్లో చేరారు. ఈ ఉద్యోగ ప్రయత్నంలో తనకు సహకరించిన తల్లిదండ్రులకు, కాలేజీ మెంటార్ రామరాజు సార్ కు, ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ గార్లకు విద్యార్థి సాయికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థి సాయికుమార్ ను కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

# జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను ఏమాత్రం పట్టించుకోని రాష్ట ప్రభుత్వం

**● బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**




**అక్షర వేదం/అలంపూర్:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల,పట్టణ అధ్యక్షులు ఈశ్వర్,శరత్ ఆధ్వర్యంలో,ఏర్పాటు చేసిన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అలంపూర్ నియోజకవర్గం లో ఉన్న ఆర్డీఎస్,సమస్యల విషయంకి వస్తే ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుండి కేవలం 50 కోట్లు కేటాయిస్తే డి.24 వరకు నీళ్లు వస్తాయి.అదే విదంగా మల్లమ్మకుంట రిజర్వాయిర్ పూర్తి మరియు వేముల దెగ్గర జూరాల లింక్ కలిపితే డీ.40 వరకు వస్తాయి,అని ఇవి ఏమి పట్టించు కోకుండా ఆర్డీఎస్ రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అదేవిదంగా,గద్వాల నియోజకవర్గంలో ర్యాలంపాడు రిజర్వాయిర్ 4,టిఎంసి,కెపాసిటీ, ఉంటే,సరైన రిపేర్ చేయకుండా నిధులు కేటాయించకుండా కనీసం 2 టీఎంసీ,లు కూడా నీళ్లు ఆగడం లేదు,నెట్టంపాడు కింద ఉన్న 104, 107,99,ప్యాకేజీ లు పూర్తి కాక, అటు కృష్ణ,ఇటు తుంగభద్ర, నదులు ఉన్న చేతకాని పాలకుల వలన జిల్లాలో పంటలు ఎందుతున్నాయి అని అన్నారు. వీటితోపాటు అలంపూర్ ఎక్స్,రోడ్ 100బెడ్ హాస్పిటల్ కు సిబ్బంది లేక ప్రారంభంకు నోచుకోలేదు అని, గద్వాల లో మెడికల్ కాలేజీకి సరైన సౌకర్యాలు,సిబ్బంది, లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు అని ఇలా ఏ ఒక్క పని కూడా రేవంత్ సర్కార్ సక్కగా చేయక జిల్లాలో ఉన్న రైతులు, విద్యార్థులు,ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయం ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో 2023 బీజేపీ అభ్యర్థి రాజ్ గోపాల్,అలంపూర్ టౌన్ ఇంచార్జ్ సంజీవ రెడ్డి, నాగేశ్వరరెడ్డి,జగదీశ్,నాగ మల్లయ్య,రంగస్వామి,నరేష్, మద్దిలేటి,రాజశేఖర్,తదితరులు పాలుగోన్నారు.

# 35 ఏళ్ల నిర్లక్ష్యాన్ని చీల్చిన వంశీకృష్ణ

**● రూ.140 కోట్లు పెన్షన్ ఫండ్‌కు సాధించారు!**

**అక్షర వేదం/పెద్దపెల్లి:** సింగరేణి కార్మికుల పెన్షన్ పథకం గత మూడు దశాబ్దాలుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కేంద్ర మంత్రిగా పనిచేసిన కాకా వెంకటస్వామి ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికీ,ఆ తరువాత ఒక్క రూపాయి కూడా పెన్షన్ పెరగలేదు.కార్మికుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాలక వ్యవస్థల వ్యతిరేకంగా,యువ పార్లమెంటేరియన్ వంశీకృష్ణ ధైర్యంగా రంగంలోకి దిగారు.ప్రతి మెట్టులో పోరాటం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ వంశీకృష్ణ కేంద్ర మంత్రులను,సింగరేణి అధికారులను కలసి, వారిని ఒత్తిడి చేశారు.పార్లమెంట్‌లో గళమెత్తారు.వినతిపత్రాలు సమర్పించారు.ఈ నిరంతర పోరాట ఫలితంగా ఇప్పుడే సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రతీ టన్నుపై రూ.20 పెన్షన్ ఫండ్‌కి కేటాయించేందుకు అంగీకరించింది.దీని ద్వారా రూ.140 కోట్ల భారీ నిధి పెన్షన్ ఫండ్‌కి చేరుతుంది.ఈ విజయాన్ని గౌరవిస్తూ,ఎంపీ వంశీకృష్ణ ప్రజలకు ఓ స్పష్టమైన సందేశం ఇచ్చారు.ఇది ఆరంభం మాత్రమే.నా లక్ష్యం ప్రతి కార్మికుడికి నెలకు ?10,000 వచ్చేదాకా నా పోరాటం ఆగదు గడ్డం వంశీకృష్ణ.






# కొక్కిరాల రఘుపతి రావు టోర్నమెంట్..

**అక్షర వేదం/మంచిర్యాల:** కొక్కిరాల రఘుపతి రావు జ్ఞాపకార్థం మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు యువసేన శ్రీరాంపూర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో ప్రారంభించిన చెన్నూరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నూకల రమేష్ , ధర్ని మధు 21 వార్డు ఇంచార్జ్,మాజీ కౌన్సిలర్లు పుదరీ కుమార్, తెనుగు దేవేందర్, మాజీ ఎంపీటీసీ ఎల్పుల రవీందర్, చిలుకా మల్లేష్ వార్డు ఇంచర్జీలు అట్కపురం సతీష్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు నారిగేనరేష్, అంగిడి,రాజేష్,ఉప్పల్ రమేష్ మారు మల్లన్న నాగార్జున,బండి తిరుపతి ఆర్గనైజర్లు భీమిని రాజేష్,కొండే రజినీ కాంత్,మూటశేఖర్,ప్రదీప్,లచ్చన్నప్రశాంత్,తదితర పాల్గోన్నారు.

# సేవా దృక్పథం పెంపొందించడమే జీసస్ బోధన: రామగుండం ఎమ్మెల్యే



**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్19:** ఇంటర్ డి నామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని మాట్లాడుతూ.. జీసస్ ప్రవచనాలు చాలా పవిత్రమైనవని సేవా నిరతిని, త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన భగవత్ స్వరూపులు జీసస్ అని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో విద్యార్థులకు, మహిళలకు ఏవైనా ఆకతాయిల వల్ల ఇబ్బందులు ఎదురైతే నాకు గాని పోలీసు వారికి గాని సమాచారం ఇవ్వమని అలాగే రామగుండం పట్టణ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ప్రజాసేవకే పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యేసు సోదరులతో పాటు పాస్టర్స్, కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# లయన్స్ క్లబ్ స్ఫూర్తికి నూతన కమిటీ...



జోన్ చైర్మన్ నార్ల ప్రసాద్



అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్



ప్రధాన కార్యదర్శి కొల్లూరి విజేందర్

**అక్షర వేదం/రామగుండం: ఏప్రిల్ 19:** రామగుండం లయన్స్ క్లబ్ అనుబంధంగా గల లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి 2025-26 నూతన కార్యవర్గాన్ని గోదావరిఖని ఆర్యవైశ్య భవన్లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. సీనియర్ లయన్ సభ్యుల ఆమోదం మేరకు అధ్యక్షులుగా మామిడిపల్లి శ్రీధర్, సెక్రటరీగా కొల్లూరు విజయేందర్, ట్రెజరర్ గా కొలిపాక సతీష్, జోన్ చైర్మన్ గా నార్ల ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో లయన్ సభ్యులు పాల్గొన్నారు.

# చేపలు పట్టడానికి వెళ్లి.. బావిలో పడి బాలుడు మృతి...



**అక్షర వేదం/కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19:** కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి పరిధిలో గల బావిలో పడి బాలుడు మృతి చెందడం జరిగింది. అజ్మన్ అనే బాలుడు స్నేహితులతో కలిసి చేపలు పట్టేందుకు వెళ్లి బావిలో కాలుజారి పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తనతో వచ్చిన స్నేహితులు భయపడి పరిగెత్తుకుంటూ వెళ్లి స్థానికులకు తెలపగా బావి వద్దకు స్థానికులు చేరుకొని చూసేసరికి బాలుడు మృతిచెందినట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# కార్మిక సంఘ నాయకులతో సమావేశం



**అక్షర వేదం/8వ కాలనీ:** సింగరేణిలో గుర్తింపు సంఘం ఎలక్షన్ అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గెరిపొందిన తరువాత సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకవుతున్న తరుణంలో కొత్త మైన్స్ తోటే సింగరేణి భవిష్యత్తు అని గ్రహించి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చిన మూలంగానే మన సి,ఎండీ బలం నాయక్ ప్రత్యేక శ్రద్ధతో తీసుకొని నైని బొగ్గు బ్లాక్ ఉత్పత్తి దశలోకి తీసుకురావడం జరిగింది.దీనికి ఏఐటియుసి గుర్తింపు సంఘంగా అభినందిస్తున్నాము.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నైనీ బ్లాక్ సింగరేణి మంచి లాభాలు పంట గా ఉంటుందని అందరిని అభినందిస్తూ ఈ యొక్క విషయాన్ని అందరికి తెలిసేలా వీడియో కాన్ఫరెన్స్ 11 ఏరియాలో అధికారులు కార్మిక సంఘ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది,ఏఐటీయూసీ గెలిచిన ఐదు డివిజన్లో బెల్లంపల్లి శ్రీరాంపూర్ మందమర్రి ఆర్జీవన్ ఆర్జి టు ఏరియాలో గుర్తింపు ప్రాతినిధ్యం కేవలం ఏఐటీయూసీ మాత్రమే,కానీ ఐఎన్టీయుసి సంఘం ఆహ్వానించడం జరిగింది.దీనికి నిరసన తెలియజేస్తూ వీడియో కనిపిస్తున్న బైక్ హర్ట్ చేయడం జరిగింది.ఒక పండుగ వాతావరణం ఉన్నప్పుడు అన్ని జాతీయ కార్మిక సంఘాలను పిలిచి ఈ ఒక మంచి వాతావరణాన్ని అన్ని సంఘాలతో షేర్ చేసుకుంటే బాగుండేది,కానీ గుర్తింపు ప్రాతినిధ్య సంఘంగా ఏఐటీయూసీ ఉన్న ఏరియాలో ఐఎన్టీయుసి నీ పిలవడం సరైంది కాదని డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణకి ఆర్జీ టు జనరల్ మేనేజర్ కి మీ విన్నవించడం జరిగింది.మేము ఈ సమావేశంలో పాల్గొనలేము మీరు కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ఉల్లంఘిస్తున్నారని చెప్పడం జరిగింది. గతంలో సైతం ఏ టి సి ప్రాతినిధ్య సంఘంగా ఉన్నప్పుడు గెలిచిన ఏరియాలో మాత్రమే పిలవడం జరిగింది. ఈ యొక్క ఆనవాయితీ కాదని కూడా కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ఉల్లంఘిస్తే సెంట్రల్ నాయకత్వం ఆదేశాలు మేరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని తర్వాత జరగబోయే పరిణమాకు యాజమాన్యం బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ ,బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు,అన్నారావు,శ్యామ్సన్,బుర్ర తిరుపతి,గంధం సాంబ శివరావు, రవికుమార్, బొట్ల సంపత్,సీహెచ్ మహేందర్,మోట పలుకుల మహేందర్, రాజకుమార్,రవి,వెంకట్ ప్రసాద్, తిరుపతి సతీష్,సతీష్,లింగయ్య,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రభుత్వాలకు పాలకులకు వారధిగా పని చేయాలి

- మనం రాసే అక్షరమే ప్రత్యర్థులకు ప్రభుత్వాలకు తలమానికంగా ఉండాలి
- మంథని డివిజన్ మీడియా అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్




**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 19:** పాత్రికేయులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కథనాలపై దృష్టి కేంద్రీకరించాలని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ప్రతి ఒక్క పాత్రికేయుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.సమాజంలో మన డివిజన్ ప్రెస్ క్లబ్ తటస్థంగా వ్యవహరిస్తూ,ప్రత్యర్థుల, స్వార్థపరుల కుతంత్రాలను తలదన్నే విధంగా పనిచేస్తూ అందరి మెప్పు పొందడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు.ఈ ఈ సందర్భంగా క్లబ్ పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా నియమించారు.ఈ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తాటి వాసు గౌడ్,ఆధ్యాత్మిక సాంస్కృతిక,సేవా కమిటీ డివిజన్ అధ్యక్షులుగా మహావాది సతీష్ కుమార్,ఉపాధ్యక్షుడిగా రామడుగు సాయి శ్రీనివాస్,మంథని మండల కన్వీనర్ గా సిలివేరు మహేందర్,రామగిరి మండల కన్వీనర్ గా పొన్నం శ్రీనివాస్ గౌడ్ ముత్తారం మండల కన్వీనర్గా అక్కల నారాయణ,కమాన్ పూర్ మండల కన్వీనర్ గా గాదె బాలయ్య, ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా చీరాల రవీందర్ సభ్యులుగా మాదేశి శ్రావణ్ కుమార్, మంథని లక్ష్మణ్,నాంపల్లి శ్రీనివాస్ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుగా పి ఎస్ అశోకన్,సభ్యులుగా దగమ సడవలి,అరిగెల నారాయణ,కాశిపేట శ్రీకాంత్,ప్రచార కమిటీ కార్యదర్శిగా తూర్పాటి రాము,దాడుల వ్యతిరేక కమిటీ అధ్యక్షుడుగా కాచెర్ల శంకర్, సభ్యులుగా ఏగోలపు సంతోష్ గౌడ్, ప్రెస్ క్లబ్ సలహాదారునిగా నాగేల్లి రాజబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో డివిజన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్,గడిపెల్లి అజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్,సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్ తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..



**అక్షర వేదం/కాల్వ శ్రీరామ్ పూర్ :** మండలంలోని ఐకెపి, సింగిల్ విండో సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని గంగారం, పందిళ్ళ, ఇప్పలపల్లి, మల్యాల, తారుపల్లి, చిన్నరాతుపల్లి, కాల్వ శ్రీరాంపూర్, మంగపేట, వెన్నంపల్లి గ్రామాల్లో శనివారం ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగింది అన్నారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, తహసిల్దార్ జగదీశ్వర రావు, డిప్యూటీ తాసిల్దార్ శంకర్, సీఈఓ లు కోలేటి శ్రీనివాస్, విజయేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ భూములను గొర్రెల కాపరులకు కేటాయించాలి

- గొర్రెల కాపరులకు 5000 పింఛన్ ఇవ్వాలి
- గొర్రెల షేడ్ నిర్మాణానికి నూతన పాలసీని తీసుకురావాలి
- యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి
- ప్రతి జిల్లాకు మటన్ మార్కెట్లు ఏర్పాటు చేయాలి
- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలి
- బీసీ జనచైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వేదం) :** ఫారెస్ట్ భూములను గొర్రెల కాపరులకు కేటాయించాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జేఏసీ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బక్కన్న యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కోళ్ల ఫారాల లాగా గొర్రెల షెడ్డులు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో రూ.25 లక్షల ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల వయస్సు నిండిన గొర్రెల కాపరులకు నెలకు వేల రూపాయలు ఇవ్వాలన్నారు. గొర్రెల కాపరుల వలసలు ఆపాలన్నారు. గొల్ల కురుమలకు సంబంధించిన సహకార సంఘం ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గొల్ల కురుమలను అన్ని పార్టీలో ఓటు బ్యాంకు గానే వాడుకున్నారు తప్ప గొల్ల కురుమల సంక్షేమానికి ఏ ప్రభుత్వం కూడా పాటుపడలేదన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో గొల్ల కురుమలకు చోటు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామాలలో పోరంబోకు, గైరాన్ భూములలో గొర్రెల మేపకం కోసం గతంలో ప్రభుత్వాలు తెచ్చిన జీవోను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వమే నూతన మటన్ మార్కెట్ ఏర్పాటు చేయాలన్నారు. విజయ డైరీ పాలకవర్గంలో యాదవు లకు 90 శాతం పదవులు అప్పగించాలన్నారు. గొల్ల కురుమలు విద్య, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. గొల్ల కురుమలు రాజ్యాధికారం కోసం సంఘటితం కావాలిని పిలుపునిచ్చారు.యాదవ సంఘం నాయకులు సుధాకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, వాసు యాదవ్, గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా టిఆర్ఎస్(డి) పనిచేస్తుంది

- తెలంగాణ ప్రజల గుండెల్లో టిఆర్ఎస్(డి) చిరస్థాయిగా నిలుస్తుంది: వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 19:** తెలంగాణ కోసం, తెలంగాణ ఆకాంక్షలు, ఆశయాలు, తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలు, ఉద్యమకారులు, తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన తెలంగాణ రక్షణ సమితి (డెమొక్రటిక్) అనునిత్యం అభివృద్ధి సంక్షేమం వైపు పని చేస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే ఏమొచ్చింది. మా తెలంగాణ ప్రజలకు కేసిఆర్ కుటుంబం వేల కోట్లు దండుకుంది. సంపద కొల్లగొట్టారు. ప్రస్తుత పాలకులు వారి అడుగుజాడల్లోనే నడుస్తున్నారు బడుగు, బలహీనవర్గాలు, దళితులు, రైతుబంధు, మహిళలకు పెన్షన్లు నిధులు నియామకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపించిన కేసీఆర్ తెలంగాణ వస్తే నిధులు నియామకాలు నీళు మన హక్కులు సాధించుకోవచ్చు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తానని వేల కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో రాబోయే ప్రతి ప్రజాస్వామ్య ఎన్నికలలో పాల్గొంటామని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మహిళలు వృద్ధులు ప్రజలు రైతులు నిరుద్యోగులు ప్రతి వర్గానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పాలకుల నిర్లక్ష్యాన్ని నిరంకుశ పాలన ఎత్తిచూపుదామని పేర్కొన్నారు. నిబద్ధతగల ఉద్యమకారులు నిరుద్యోగులు మహిళలు టిఆర్ఎస్ డి ని అక్కున చేర్చుకోవాలని కోరారు. రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ తోడేటి శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు డాక్టర్ ఆనంద్ బాబు, ఈదునూరు నర్సింగ్, కనుకుంట్ల రమేష్, తోడేటి స్వరూప, నీలం బిక్షపతి, చిగుర్ల రాజు, కోల శ్రీనివాస్, శివ, ఆవునూరి మంజుల, బాలసాని సరోజన తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ నామంని లిఖించే కార్యక్రమం

**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 19:** జై శ్రీరామ్ నామ పదకొండు కోట్ల పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు అక్షరాలు లిఖించే కార్యక్రమం రానున్న అక్ష తృతీయ నాడు ప్రారంభం అవతుందని శనివారం రోజు తెలిపారు.కలం,గళం స్వరుపాల ప్రతి పాదిక గా కర్యాచరణ సంసిద్ధమౌతున్న జై శ్రీ రామ్ మహ యాగం లో అనేకులు పాల్గొనాలనీ కోరారు.ఇందుకు అనుసంధానం గా మంత్రపురి హిందూత్వ శ్రేష్ట వర్దని వ్యవస్థను ఏర్పాటు అయిందన్నారు.కలం గళం విశిష్ట రూపికల జైశ్రీరామ్ సముహం ను వంద పదహారు దంపతులతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సోమవారం నాడు సాయంత్రం నాలుగింటలకు ఈ సమవేశంలో భక్త కోటి పాల్గొనాలని మారుతీ అన్నారు.ఈ సమావేశం లొ కొత్త శ్రీనివాస్, మేడగోని రాజమౌళి గౌడ్,గట్టు నాగన్న,తాటి బుచ్చయ్య గౌడ్,బెజ్జంకి దిగంబర్, నారమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..





# శ్రీపాద ట్రస్ట్ శ్రీవైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అక్షర వేదం/మంథని: ఏప్రిల్ 19:** శనివారం రోజున శ్రీ పాద ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారం తో ఉచిత మెగా వైద్య సేవలు పుట్టపాక గ్రామంలో కంటి కి టార్చ్ లైట్ ఎగ్జామినేషన్, అధునాతన ఆటో రిఫ్రాక్టమీటర్ తో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.పటేల్ ఐ కేర్ వ్యవస్థాపకులు బుద్ధార్థి సతీష్ కుమార్ సౌజన్యంతో,కేటరాక్ట్, తెరిజియం రెటీనా,కార్నియా,స్వింట్, గ్లకోమా,అబ్లియోపియా, మయోపియా, హైపర్ మెట్రోపియా ప్రెస్ బయోపి కంటి సమస్యలతో బాధ పడుతున్న వారిని గుర్తించడం జరిగింది.సన్ రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత గుండె సంబంధం ఇ సి జి,బీపీ,బ్లడ్ ప్రెస్సర్,మధుమేహ పరీక్షలు బ్లడ్ టెస్టు నిర్వహించడం జరిగింది.డాక్టర్ చూసిన మేరకు మందులు ఉచితంగా జరిగిందని బిసి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. పటేల్ ఐ కేర్,సన్ రైస్ హాస్పిటల్ వారికి ప్రత్యేక గ్రామ కాంగ్రెస్ శాఖ తరపున,ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపారు.కార్పొరేట్ వైద్యాన్ని అందించిన హాస్పిటల్ వారిని అయిలి శ్రీనివాస్ అభినందించారు. పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకులు బుద్ధార్థి సతీష్ కుమార్ ,కుడుదుల రంజిత్ పటేల్ సన్ రైజ్ హాస్పిటల్ డా.సాయి కిరణ్, డా.సురేష్ ,కిరణ్ కార్డియాలీ,క్యాంప్ మేనేజర్ కొత్తూరు రాజేందర్,కోఆర్డినేటర్ సతీష్,మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ బాలు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి వైద్య బృందం పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు చాట్లపెల్లి సంతోష్,ఉపాధ్యక్షుడు ఎడ్ల శ్రావణ్ కాంగ్రెస్ నాయకులు గణేశ్,కాల్వల రాజేశం,శీలం ప్రభాకర్ పాల్గొన్నారు..

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికై వినతి పత్రాలు



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 19:** శనివారం రోజున ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవేందర్ ఆధ్వర్యంలో మంథని ఫీల్డ్ అసిస్టెంట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి తహసిల్దార్ ఎంపీడీవోలకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వేల్పుల దేవేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గత 20 సంవత్సరాలుగా ఉపాది హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు చాలీ చాలని వేతనాలతో జీవితాలను గడుపుతున్నామని మా యొక్క సేవలను గత ప్రభుత్వలు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ వర్తింపజేస్తూ వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని పేర్కొనడం జరిగింది.కావున ప్రభుత్వ హామీని అమలు చేయాలని కోరారు.అలాగే జనవరి మాసం నుండి మూడు నెలలు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న మిగతా అన్ని స్థాయిల ఉద్యోగుల మాదిరిగానే ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా ఎఫ్ టిఈలుగా కన్వర్ట్ చేసి కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలకి పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధులలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెట్టి అర్జున్, తూండ్ల రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రమేష్,మొగిలి, ప్రవీణ్ దేవేందర్ రెడ్డి,రమాదేవి పోచయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన నూతన బార్ అసోసియేషన్ కమిటీ

**అక్షర వేదం/హనుమకొండ, ఏప్రిల్ 19:** వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ( జిల్లా న్యాయ వాదుల సంఘం ) ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా, రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను మర్యాద పూర్వకంగా శనివారం ఆమె నివాసంలో కలిసి, శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన వరంగల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీని మంత్రి కొండా సురేఖ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా అధ్యక్షులు వలుస సుధీర్ వరంగల్ బార్ అసోసియేషన్, కోర్టు సమస్యల ను మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, తెలిపారు.

# భూ భారతి చట్టం దేశానికి రోల్ మోడల్









- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం చేస్తాం
- రైతులకు మేలు చేసేందుకు భూ భారతి ఉపయోగకరం తీసుకొచ్చి సామాన్య రైతులకు ప్రభుత్వం మేలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- నాకు నియోజకవర్గ అభివృద్దే ప్రదానం
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**అక్షర వేదం/గద్వాల/ధరూర్:** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రము తెలంగాణ భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,రాష్ట్ర మంత్రివర్యులు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, గద్వాల ఎమ్మెల్యే,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,హాజరయ్యారు. ధరూర్ మండల నాయకులు మంత్రి కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ధరూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి నాగలిని బహుకరించి ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రివర్యులు మాట్లాడుతూ,గతంలో రైతులు భూ సమస్యలతో నానా ఇబ్బందులు పడ్డారని కానీ,ఇందిరమ్మ రాజ్యం లో రెవెన్యూ అధికారులు ప్రతీ గ్రామాన్ని సందర్శిస్తారని,రైతుకు ఒక్క రూపాయి ఖర్చు,పెట్టాల్సిన అవసరం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినా భూ భారతి చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు.2020 లో గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి ద్వారా కేవలం నాలుగు కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయని విమర్శించారు. భూములు వున్నా ప్రతి రైతులకు ఈ చట్టం ద్వారా భద్రతా కల్పిస్తుందని ఆయన తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు పైలెట్ ప్రాజెక్ట్ గా నియోజకవర్గంలోని మండలాన్ని తీసుకొని అవగాహనా కల్పిస్తున్నామని,అదే విధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమన్నారు.భూమి వున్నా ప్రతి రైతుకు ధైర్యంగా ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, మే మొదటి వారం నుండి మిగిలిన 28 జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రతీ మండలంలోని గ్రామానికి అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తా రానున్నారు.రైతుల కోసం అవసరమైతే భూ భారతి చట్టంలో మార్పులు చేయడానికి కూడా సిద్దామని అని పేర్కొన్నారు.గతంలో తొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల అప్లికేషన్ లు పెండింగ్ లో వున్నాయని,ఈ చట్టం ద్వారా పరిష్కరిస్తున్నామ్మన్నారు.రాష్ట్రం లో ప్రభుత్వ భూములకు,ఫారెస్ట్ భూములకు,సర్వే చేయించి రక్షణ కల్పించడం జరుగుతుదన్నారు. పేదవాలకు గతంలో ఇందిరమ్మ రాజ్యంలో సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చమని కొందరికి సాగు చేస్తున్న పట్టాలు లేని వారికి త్వరలో పట్టాలు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గతంలో ధరణి వల్ల భూమి సాగు కోసం కాకుండా రైతు బంధు కోసం మాత్రమే కొందరికి న్యాయం చేయడానికి ప్రభుత్వం పనిచేసిందని విమర్శించారు. చట్టాలు ప్రభుత్వం చేస్తాయని కానీ కింది స్థాయిలో వాటిని అములు పరిచేది మాత్రం అధికారులే అని అధికారులు కూడా గ్రామాలలో తిరిగి రైతుల కష్టాలు చూసి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని అధికారులను కోరారు.ఇందిరమ్మ ప్రభుత్వమంటే పేదవాడి కన్నీళను తీర్చే ప్రభుత్వం.గతంలో పార్టీలకు సంభందించిన వారికే అధికారులు పని చేశారని ఇప్పుడున్న ప్రభుత్వం పైరవీలకు తావు లేదని ప్రజలకు మేలు చేసేందుకు,అధికారులు పనిచేయాలాన్నారు.అధికారులకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉందని,గత ప్రభుత్వం రాష్ట్ర అప్పు సుమారు 8.19 లక్షల కోట్లు అప్పు చేసి ఈ ప్రభుత్వం మీద భారం వేసిన ఎక్కడ సంక్షేమ పథకాలు ఆగకుండా అన్నిరకాలుగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద వాడికి సన్న బియ్యం,ఉచిత కరెంట్,500 రూపాయ ల బోనస్, గ్యాస్ సబ్సిడీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నమ్మన్నారు.అదే విధంగా త్వరలోనే ప్రతి నియోజకవర్గం 200 కోటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణం చెప్పాడుతునమ్మన్నారు. కోటి మంది మహిళలను కోటేశ్వరాలు చేయడానికి ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపీ,మాట్లాడుతూ రైతుల సమస్యలు తొలగించుటకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని భూమి భద్రత కల్పించుకోవాలని అన్నారు. జిల్లాలో జూరాల ప్రాజెక్టు కింద ఆర్.ఎన్.ఆర్.పరిధిలో ఇల్లు నిర్మిస్తామని తెలిపారు.ఓక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు.గతంలో ధరణి వల్ల అనేక మంది రైతులు కష్టపడ్డారని కార్యాలయాల చుట్టూ తిరిగినా వారి పనులు కాలేదు అన్నారు.భూ భారతి చట్టం వల్ల ప్రతి రైతుకు భద్రత కలుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని ఎస్సీ, ఎస్టీ,బీసీ,విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడం జరిగిందన్నారు.తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేసిందని అన్నారు.మహిళల అభివృద్ధి కొరకు పెట్రోల్ బంకులు రైస్ మిల్లులు గోదాముల నిర్వహణకు చర్యలు తీసుకున్నామని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే,మాట్లాడుతూ.గద్వాల నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు 3500 ఇచ్చారని ఇంకా 1000 అదనంగా పెంచాలని కోరారు.పదవి శాశ్వతం కాదని అభివృద్ధి శాశ్వతమని తెలిపారు. ఈ భూ భారతి చట్టం ద్వారా రైతులకు ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంలో ఎమ్మార్వో,నూతన కార్యాలయం ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఒక సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని మంత్రికి కోరారు.జిల్లా కలెక్టర్,మాట్లాడుతూ.భూ భారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు మేలు జరుగుతుందని అన్నారు.గతంలో భూ సమస్య పరిష్కారానికి సివిల్ సమస్యలు ఉండేవని అలా కాకుండా నేరుగా తహసిల్దార్, ఆర్డీవో,కలెక్టర్,ద్వారా భూముల సమస్య పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఎకరాకు భూమికి భూదాన్ కార్డులు ఇస్తామని అన్నారు.సెక్షన్ 4,5,6,7 8,ద్వారా ఆర్వోఆర్ అప్లై చేసుకున్న వారికి పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు.ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ జరుగుతాయని అన్నారు.సాదా బైనామాల రిజిస్ట్రేషన్లు ఈ చట్టం ద్వారా చేయవచ్చని తెలిపారు. వారసత్వం సక్సేషన్ సెక్షన్ 8లో కోర్టు లోక్ అదాలత్ సమస్యల నుండి ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు,రైతులు,మహిళలు, యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు



**అక్షర వేదం/కురవి ఏప్రిల్ 19:** ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) కురవి, సీరోలు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రంలోని సీపీఐ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు సి.హెచ్ శ్రీనివాస్, కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్, దాడుల నియంత్రణ జిల్లా కమిటీ కో కన్వీనర్ బేతమళ్ళ సహాదేవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూర్ణ చందర్ రావు, సీరోలు మండల కోశాధికారి చల్ల వేణు, కమిటీ నాయకులు కొప్పుల శ్రీనివాస్, పర్శబోయిన మహేష్, సీపీఐ కురవి పట్టణ కార్యదర్శి తురుక రమేష్, సీపీఐ నాయకులు బుర్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడండి...

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు



**అక్షర వేదం/తిమ్మాపూర్,ఏప్రిల్19:** ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లోని బూత్ కమిటీలను పరిశీలన జరిపి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాడు అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. ఏడాదిక్రితం అధికారలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు, యువకులకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోవడం ప్రభుత్వానికి తగదని అన్నారు. వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి బిజెపి కార్యకర్త ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం కోసం ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తల పైన వున్నదని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగదీశ్వరాచారి, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,రామిడి మహేందర్ రెడ్డి, దుంద్ర మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు మంచి పోషణ ఆహారం తీసుకోవాలి

**అక్షర వేదం/చిట్యాల, ఏప్రిల్ 19:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోపువారి పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడ ప్రోగ్రాం కి సూపర్వైజర్ సునీత హాజరై గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు పిల్లలు సహజంగా దొరికే పండ్లు ఆకుకూరలు పాలు గుడ్లు, చిరుధాన్యాలు రోజు వారి ఆహారంలో తీసుకోవాలని మరియు గర్భిణీ బాలింతల మానసిక ఆరోగ్యం గురించి వివరించారు జంక్ ఫుడ్స్ కూల్ డ్రింక్స్ చిప్స్ వంటి ఆహార పదార్థాలు పిల్లలకు ఇవ్వకుండా ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలను ఇవ్వాలని సూచించారు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు హ్యాండ్ వాష్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద హెల్పర్ సునీత ఆశా కార్యకర్త తల్లులు పిల్లలు పాల్గొన్నారు



# భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం

**అక్షర వేదం/కాటారం :** మండలం కేంద్రంలో శనివారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి నిపుణుల క్షమిటితో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై ధరణి పోర్టల్ ద్వారా సమస్యలను ఎదుర్కొన్నారని ఇక నుండి భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం. లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాలని కానీ భూ భారతి చట్టంలో తహశీల్దార్ నుండి ఆర్డిఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ నకు వెళ్లాడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి ఏడాది భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను నవనీకరణ చేస్తారని తెలిపారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లోని రికార్డులు ఆధారంగా బ్యాంకర్లు రుణాలు ఇస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై ప్రతి ఒక్కరూ సమగ్రమైన అవగాహన కలిగిఉండాలని




సూచించారు. ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ప్రభుత్వ పరంగ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూములకు హక్కులు, పట్టాదారు.పాసు పుస్తకాలు అందచేస్తామని, భూమి వివరాలను కూడా మ్యాపులోపొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున రెవెన్యూ అధికారులు సమగ్రమైన, స్పష్టమైన అవగహన కలిగి ఉండాలని ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 4 మండ లాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. వచ్చే నెలలో మన జిల్లాలోఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ చట్టాన్ని. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు.భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడు తుందని రైతులు అవగహన కలిగి ఉండాలని, ఏదేని సహాయతకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డులాగే భూధార్ కార్డు జారీ చేస్తామన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో దరఖాస్తుకు పది రూపాయల ఫీజు చెల్లిస్తే తాసిల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్ గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న సమంత

**● శుభం చిత్రబృందంతో కలిసి రాక**



స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు– చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు– చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.

# అనుష్క,ప్రభాస్‌ల జంట ఫోటోలు



**● ఏఐతో రూపొందించినట్లు ప్రచారం**

ప్రభాస్– అనుష్క ఈ జంట పలు సినిమాలలో నటించి బెస్ట్ పెయిర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. వారు సినిమాలలోనే కాదు నిజ జీవితంలోను జట్టు కడితే చూడాలని ఎంతో మంది ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కొన్నాళ్లుగా వారిద్దరి రిలేషన్ గురించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వారిద్దరు ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారని ప్రచారం జరిగింది. అంతేకాదు ఇటీవలే ఏఐతో వీరిద్దరి పెళ్లి ఫొటోలను క్రియేట్ చేయడంతోపాటు– వారికి పిల్లలు కూడా ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభాస్ అనుష్కలకి సంబంధించి నెట్టింట ఏదో ఒక ప్రచారం నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా ప్రభాస్, అనుష్క క్లోజ్ ఫొటోలని తెగ వైరల్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ , అనుష్క హగ్ చేసుకున్నట్టుగా ఉంది. ఏఐ సాయంతో ఈ ఫొటోలని రూపొందించినట్టు చెబుతున్నారు. ఇది చూసిన నెటిజన్స్.. ఎందుకు రా ఇలా తయారయ్యారు. ఫేక్ ఫొటోలని క్రియేట్ చేసినందుకు అభిమానులు మండిపడుతున్నారు. ఏది ఏమైన ఈ పిక్స్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇప్పటికే ఎన్నోసార్లు డార్లింగ్ పెళ్లి గురించిన చర్చ సోషల్ మీడియాలో వైరలయ్యింది. గత పదేళ్లుగా ప్రభాస్ పెళ్లి గురించి ఏదోక వార్త వస్తూనే ఉంది. ప్రభాస్, అనుష్క జోడి తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ హిట్. వీరిద్దరు కలిసి మిర్చి, బాహుబలి చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. త్వరలో ప్రభాస్ స్పిరిట్ అనే చిత్రం చేయనున్నాడు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఇందులో కూడా అనుష్కని హీరోయిన్‌గా తీసుకున్నట్టు టాక్ నడుస్తుంది. ఇటీవల అనుష్క సోలో హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు ప్రభాస్‌తో జత కట్టేందుకు సిద్ధమైనట్టు– తెలుస్తుంది.

# పెళ్లి ఎప్పుడో చెప్పలేను

**● దానిపై అంతగా ఆసక్తి కూడా లేదు**

**● థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో నటి త్రిష కామెంట్స్**

నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు. థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం – కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు– చెప్పారు.పాల్గొన్న త్రిష.. థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమల్‌హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం అని తెలిపారు.






# ఓటిటిలోకి రానున్న మ్యాడ్‌స్క్వేర్

ఇటీవల విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మూవీ 'మ్యాడ్ స్క్వేర్' ఎలాంటి విజయం అందుకుందో చెప్పక్కర్లేదు. ఉగాది కానుకగా మార్చి 28న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ రిలీజైన ఈ మూవీ కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్ అంశాలతో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్..లు హీరోలుగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు వసూలు చేసింది. 'మ్యాడ్' మూవీకి కొనసాగింపుగా రూపొందడంతో 'మ్యాడ్ స్క్వేర్' మూవీ పై మొదటి నుండి తెలుగు ప్రేక్షకుల మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఆ అంచనాలకు తగినట్లుగా ముగ్గురు హీరోలు తమ టాలెంట్ తో మంచి టాక్ తెచ్చుకున్నారు. ముఖ్యంగా లడ్డు యాక్టింగ్, కామెడీ టైమింగ్ బాగా ఆకట్టుకుంది. ఎన్టీఆర్ సక్సెస్ మీట్‌కి రావడం కూడా ఈ మూవీకి కొంత హెల్ప్ అయింది. ఇక ఈ చిత్రం థియేటర్స్‌లో రన్‌ని దాదాపు కంప్లీట్ చేసుకోవచ్చింది. దీంతో తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నది. ఈ చిత్రం ఈ ఏప్రిల్ 25 నుంచి అలరించేందుకు వచ్చేస్తుంది అని తెలుస్తుంది. అయితే పాన్ ఇండియా భాషల్లో కాకుండా కేవలం తెలుగులోనే ఈ చిత్రం రానున్నట్టు టాక్.

# మద్యం మత్తులో కారు డ్రైవ్

**● బాబీ సింహా డ్రైవర్ అరెస్ట్**

జాతీయ అవార్డు గ్రహీత, తమిళ నటు–డు బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. బాబీ సింహా డ్రైవర్ మద్యం సేవించి అతి వేగంతో కారు నడపడంతో నియంత్రణ తప్పి వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలు కాగా.. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. మద్యం సేవించి కారు నడపడంతో పాటు– అతివేగంగా డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైనందుకు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ప్రమాదం ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా జరిగింది. ఈ సమయంలో బాబీ సింహా కారులో లేరు. చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డ్రైవర్ పుష్పరాజ్ మద్యం మత్తులో ఉండి.. అతివేగం కారణంగా కారు నియంత్రణ కోల్పోయి మూడు మోటార్‌సైకిళ్లు, రెండు ఆటోరిక్షాలు, ఒక కారును ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో మోటార్ సైకిళ్లపై ఉన్న నలుగురు గాయపడ్డారని.. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు




**● అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం**

సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా –ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఎవరి మనోభావాలూ కించపరిచే ఉద్దేశం మాకు లేదని వివరణ ఇచ్చింది.

